



SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 05 ఫిబ్రవరి 2022




## 20న మత్స్యకార అభ్యున్నతి సభ

- ★ నరసాపురం రానున్న శ్రీ పవన్ కళ్యాణ్
- ★ 13వ తేదీ నుంచి ఉభయగోదావరి జిల్లాలలో జనసేన యాత్ర
- ★ యాత్రను ప్రారంభించనున్న పార్టీ పి.ఎ.సి. ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్



ఈ నెల 20వ తేదీన నరసాపురంలో 'మత్సకార అభ్యున్నతి సభ' నిర్వహించాలని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నిర్ణయించారు. మత్స్యకారుల జీవన ప్రమాణాలు పెంపొందింప చేయడం, వృత్తిపరమైన ఉపాధి భరోసా, మత్స్యకారుల డిమాండ్లు ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా మిగిలిపోయాయి. ప్రభుత్వంలోని పెద్దలకు వీటిపై దృష్టిపెట్టే సమయం, ఆలోచన రెండూ లేని నేపథ్యంలో మత్స్యకారుల పక్షాన ముఖ్యంగా మత్స్యకారుల ఉపాధిని దెబ్బ తీసే విధంగా ఉన్న 217 జి.ఓ.పై గళమెత్తడానికి పవన్ కళ్యాణ్ ఈ సభ జరపాలని సంకల్పించారు. జనసేన పార్టీ. మత్స్యకార వికాస విభాగం ఛైర్మన్ బొమ్మిడి నాయకర్ పర్యవేక్షణలో సభ సాగుతుంది. ఇందులో భాగంగా ఈ నెల 13వ తేదీ నుంచి ఉభయగోదావరి జిల్లాలకు చెందిన జనసేన నాయకులు, శ్రేణులు, వీర మహిళలు తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలోని మత్స్యకార గ్రామాలలో 'మత్స్యకార అభ్యున్నతి యాత్ర' చేపడతారు. 13వ తేదీన తూర్పుగోదావరి జిల్లాలోని కాకినాడ రూరల్ మండలంలోని సూర్యారావుపేట నుంచి ఈ యాత్ర ప్రారంభమవుతుంది. ఈ యాత్రను జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ ప్రారంభిస్తారు. 13, 14 తేదీల్లో రెండు రోజులపాటు ఈ యాత్రలో ఆయన పాల్గొంటారు. 20న నరసాపురంలో పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ బహిరంగ సభ నిర్వహిస్తారు. యాత్రలో పార్టీ మత్స్యకార వికాస విభాగం క్షేత్ర స్థాయిలో మత్స్యకారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సమస్యలను అధ్యయనం చేస్తుంది. ఇందుకు సంబంధించిన నివేదికను వికాస విభాగం ఛైర్మన్ నాయకర్, ఇతర సభ్యులు పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కి అందచేస్తారు.

## కార్యకర్తల నుండే నాయకులు తయారు: జనసేనాని



అధికారం తాలూకు అంతిమ లక్ష్యం వేల కోట్లు వెనకేసుకోవడం కాదు... ప్రజలు కోల్పోయిన వాటిని వారికి అందజేయడం కావాలి... జనసేన పార్టీ అది చేస్తుందని . ఒక సమస్య ఉంటే దాని గురించి బలంగా ప్రస్తావించి మాట్లాడితే – వ్యక్తిగత దూషణలకు దిగడం మినహా దాన్ని పరిష్కరిద్దామన్న ఆలోచన ప్రభుత్వానికి ప్రస్తుతం లేదు. పవన్ కళ్యాణ్ కోరుకుంటున్న క్రియాశీలక సభ్యులు ప్రజలు, పార్టీకి అందుబాటులో ఉండేవారై ఉండాలి. ఎన్ని ఒత్తిళ్లు ఎదురైనా ధైర్యంగా నిలబడాలని నాయకులు గా దిశా నిర్దేశం చేసేవారు గా ఉండాలి.

క్రియాశీలక జనసైనికుల గురించి పవన్ కళ్యాణ్ మాటల్లో "నాకు జీవితంలో పారిపోవడం తెలియదు.... ఏ సమస్యనైనా ధైర్యంగా ఎదుర్కొంటా. ఏదైనా అభిప్రాయం చెప్పాల్సి వచ్చినప్పుడు ధైర్యంగా చెబుతా. కార్యకర్తల నుంచే నాయకులను తయారు చేసుకోగల సత్తా పార్టీకి ఉంది. క్షేత్రస్థాయిలో నిజాయతీగా పార్టీ జెండా పట్టుకొని పోరాటం చేసే కార్యకర్తలను పార్టీ కంటికి రెప్పలా కాపాడు కుంటుంది. క్రియాశీలక సభ్యత్వం కూడా కాన్షీరామ్, దళిత ఉద్యమాల నుంచి స్ఫూర్తిని తీసుకున్నాం. పోరాటయాత్రలో భాగంగా రాష్ట్రంలో ఏ మూలకు వెళ్లినా పార్టీ జెండా పట్టుకొని నిస్వార్థంగా పనిచేసే కార్యకర్తలను చూశాను. తోపుడు బండి మీద వ్యాపారం చేస్తూ కూడా తమకు వచ్చిన కొద్దిపాటి ఆదాయంలో కొంత పార్టీ కోసం ఖర్చు చేసే జనసైనికులు తారసపడ్డారు.

2019 సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ ఓటమిపాలైనా... ఇవాళ ప్రజలకు సమస్య వస్తే ముందుగా గుర్తొచ్చేది మాత్రం జనసేన పార్టీయే. పరాజయం తర్వాత కూడా ఇంతటి జనాదరణకు కారణం... విలువలతో కూడిన రాజకీయాలు చేయడమే. ప్రజా సమస్యలపై బాధ్యతతో పోరాటం చేయడమే. విశాఖపట్నంలో నిరసన కవాతు చేసిన, ఆ రోజు అంతమంది జనసేనని వెనుక నడుస్తారని ఊహించలేదు. జనం వస్తారు... వచ్చిన పదిమందితోనైనా నడిచి నిరసన తెలపాలని అనుకున్నరు. కానీ ప్రయత్నం మంచిది కాబట్టి ఆ రోజు ఇసుకేస్తే రాలనంతమంది జనం వచ్చారు. జనం వస్తారని పోరాటం చేసే పార్టీ జనసేన కాదు. నిజాయితీగా పోరాటం చేస్తే చాలు జనం వెంట నడుస్తారు. నాయకులు నిలబడితే సైనికులు కూడా నిలబడతారు అనే భావనతో ముందుకు వెళ్లేదే జనసేన పార్టీ.

యువతలో ఆవేదన, ఆవేశం మెండుగా ఉన్నాయి. రాజకీయ నాయకులు తమ అవసరాలు పరిస్థితులకు తగ్గట్టు మాట మార్చేస్తూ ఉంటారు. అమరావతి విషయంలో అదే జరిగింది. సంక్షేమం పేరుతో సొమ్ములు ఇచ్చినట్టే ఇచ్చి మద్యం, ఇతర మార్గాల ద్వారా పేదలకు ఇచ్చింది లాక్కుంటున్నారు. ఇటువంటి వాటిని ప్రశ్నించడానికి బలమైన సమూహం కావాలి. యువతలో ఆవేశం, ఆవేదన మెండుగా ఉన్నా.. చివరి వరకు పోరాడే ఓపిక అవసరం. ఎన్ని ఒత్తిళ్లు, ప్రలోభాలు ఎదురైనా పోరాటాన్ని ఆపకుండా క్రియాశీలకంగా వెళ్ళేదే జనసేన.

సమస్యలను ఎలా గుర్తించాలి, గుర్తించిన వాటిపై ఎలా పోరాటం చేయాలి, వాటిని లీగల్ గా ఎలా ఎదుర్కోవాలి , గ్రామ స్థాయిలో సమస్యల మీద గళం విప్పాలి అంటే బలమైన సమూహం కావాలి. అందుకు తగ్గట్టు క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం మండల కమిటీలు వేయటం ద్వారా కొంతవరకు బలోపేతం జరిగింది. జనసేన పార్టీ అంటే ఒక వ్యక్తి మీద అభిమానం, సమాజశ్రేయస్సు కోరుకోనే వ్యక్తుల సమూహం. కార్యకర్తలు అందరూ వ్యక్తిగత అభిమానంతో పనిచేస్తారు. వీరందరిని ఒక గొడుకు కిందకు తీసుకురావడానికి నాయకుల కృషి ఎంతో ఉంది. సొంత డబ్బు పెట్టి పార్టీని ముందుకు తీసుకెళ్ళే వ్యక్తులు మిగతా పార్టీల్లో చాలా అరుదుగా ఉంటారు. మన పార్టీలో మాత్రం కోకొల్లలుగా ఉన్నారు.

గ్రామాల్లో రోడ్ల వెంట వెళ్లలేని పరిస్థితులు నెలకొన్నాయి. అంతగా రోడ్లు దెబ్బతిన్నాయి. సామాన్యుడిని ఆదుకోవడంలో ప్రభుత్వం తీవ్రంగా వైఫల్యం చెందింది.


ఇలాంటి పరిపాలన ఎప్పుడూ చూడలేదు. ప్రజల్లో వ్యతిరేకత వస్తోంది. ఆ ప్రజలకు మనం అండగా నిలవాలి. ముఖ్యంగా రాజోలులో పార్టీ తరపున గెలిచిన అభ్యర్థి నుంచి సహకారం లేకున్నా స్థానిక నాయకత్వం ముందుకు వచ్చింది. పట్టుదలతో పార్టీపై విశ్వాసంతో నిలకడగా, నిజాయితీగా కష్టపడి పని చేస్తున్నారు.

కార్యకర్తలకు భరోసాగా నిలవాలన్నది మన అధ్యక్షుల జనసేనాని సంకల్పం.పార్టీ తరపున ఒక భరోసా కల్పించాలని శ్రీ పవన్ కళ్యాణ్ బాధితుల కుటుంబాలకు భరోసా కల్పించాలన్న ఉద్దేశంతో తీసుకువచ్చిన పాలసీ ఇది. ప్రజా సమస్యలపై పోరాటం చేయటంలో జనసైనికులు ఎంత బాధ్యతగా ఉన్నారో, జనసైనికుల కోసం కూడా అధినేత కూడా అంటే బాధ్యతగా ఉన్నారు. క్రియాశీలక కార్యకర్తల కోసం ప్రవేశపెట్టిన ఇన్సూరెన్స్ అనేది ఒక భరోసా.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 05 ఫిబ్రవరి 2022


## చంద్రగిరి జనసేనలో చేరికలు

శతఘ్ని న్యూస్: చంద్రగిరి, జిల్లా అధ్యక్షులు డా.పసుపులేటి హరిప్రసాద్ ఆదేశాల మేరకు, రాష్ట్ర కార్యదర్శి సుభాషిణి, చంద్రగిరి నియోజకవర్గ నాయకులు దేవర మనోహర మరియు మండల అధ్యక్షులు సంజీవి హరి సమక్షంలో చంద్రగిరి నియోజకవర్గం, రామచంద్రాపురం మండల కమిటీ ఎంపిక ప్రక్రియ సమావేశం నిర్వహించి, మండల కమిటీ సభ్యులను ఎంపిక చేయడం జరిగింది. అలాగే చేరికలలో భాగంగా జనసేనపార్టీ సిద్ధాంతాలు నచ్చి, శుక్రవారం టీడీపీ నుండి జనసేనలోకి శ్రీమతి ఆషా చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంగీతం కిరణ్, ఢిల్లీ, వాసు, దిలీప్, రాంబాబు, పవన్, మండల నాయకులు మరియు జనసైనికులు పాల్గొన్నారు.



## ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి



★జనసేన జిల్లా ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరామిరెడ్డి

శతఘ్ని న్యూస్: తమ న్యాయమైన డిమాండ్ల కోసం ప్రభుత్వ ఉద్యోగుల ఉద్యమ స్ఫూర్తి అద్భుతమని.. ఇప్పటికైనా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కళ్ళు తెరిచి.. ఉద్యోగుల సమస్యలన్నిటిని తక్షణమే పరిష్కరించాలని జనసేన ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరామిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగుల విషయంలో వైసీపీ ప్రభుత్వం ఎందుకు మొండిగా వ్యవహరిస్తున్నదో అర్థం కావడం లేదన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు చేసిన తప్పే ఇప్పుడు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్నారన్నారు. పొరుగు సేవలు, ఒప్పంద, బేసిక్ ఉద్యోగుల సమస్యలను నాడు చంద్రబాబు నాయుడు, నేడు జగన్మోహన్ రెడ్డి పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. అప్పట్లో బాబు వస్తే జాబు వస్తుందని నమ్మబలికి తనకు అధికారం అప్పగిస్తే 1.25 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తానని.. అధికారంలోకి వచ్చిన తరువాత చంద్రబాబు నాయుడు మాట తప్పారన్నారు. నేడు జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వస్తూనే ప్రతి జనవరి నెలలో జాబ్ క్యాలెండర్ ఇస్తానని నమ్మబలికి మాట తప్పడు అన్నారు. చంద్రబాబు నాయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి లు ఇద్దరూ ఒకటే నని ఉద్యోగులు నిరుద్యోగుల సమస్యల పరిష్కారం పట్ల వారికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదన్నారు. ఇచ్చిన మాట కోసం కట్టుబడి నిలబడే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కు ఉద్యోగులు నిరుద్యోగులు బాసటగా నిలిస్తే వారి సమస్యలని నిజాయితీగా పరిష్కరిస్తారు అన్నారు. ఉద్యోగులు నిరుద్యోగులకు ఎప్పుడు జనసేన అండగా నిలుస్తుందని.. చలో విజయవాడలో ఉపాధ్యాయ ఉద్యోగులు చూపిన ఉద్యమ స్ఫూర్తి వైసిపి ప్రభుత్వ పతనానికి నాంది పలుకుతోందన్నారు జనసేన జిల్లా ఉపాధ్యక్షులు లాయర్ జయరామిరెడ్డి.

## కర్నూలు జిల్లాకు దామోదరం సంజీవయ్య పేరు పెట్టాలి

★రెవెన్యూ డివిజన్ అయిన ఆదోని జిల్లాగా ప్రకటించాలి: జనసేన నాయకులు చల్లా వరుణ్





శతఘ్ని న్యూస్: ఎమ్మిగనూరు జనసేన పార్టీ ఆధ్వర్యంలో కర్నూలు జిల్లాకు దామోదరం సంజీవయ్య పేరు పెట్టాలని ఎమ్మిగనూరు పట్టణంలోని మండల ఆఫీస్ దగ్గర నుంచి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సర్కిల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు చల్లా వరుణ్ మాట్లాడుతూ అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహనీయుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేసిన దామోదరం సంజీవయ్య పేరు పెట్టాలి అని, సంజీవయ్య ఇంటిని స్మారక చిహ్నంగా మలచడానికి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కోటి రూపాయలతో నిధిని ఏర్పాటు చేసిన రోజునే కర్నూలు జిల్లాకు దామోదరం సంజీవయ్య పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. అలాగే పిఏసి చైర్మన్ నాదెండ్ల మనోహర్ కర్నూలు జిల్లా పర్యటన పర్యటనకు వచ్చినప్పుడు పెద్దపాడు లోని సంజీవయ్య గారి ఇంటిని సందర్శించి పెద్ద పాడు గ్రామ ప్రజలతో మమేకమై.. ఇంత గొప్ప మహనీయుడు పేరుని కర్నూలు జిల్లాకు పెట్టాల్సిందేనని డిమాండ్ చేయడం జరిగింది. ఇది డిమాండ్ కాదు ఒక హక్కుగా రాష్ట్ర ప్రభుత్వాన్ని అడుగుతున్నాము. సంజీవయ్య గురించి రెండున్నర దశాబ్దాలుగా వింటున్నాము మేధావులు విద్యావేత్తలు అధికారులు సంజీవయ్య విశిష్టత పాలన దక్షత చెప్పుతూ ఆయన గొప్పతనం ఇలా నాలుగు గోడల మధ్యనే చర్చలకే పరిమితం కారాదు. భావితరాలకు ఆయన గొప్పతనం తెలియాలంటే ఆయన చేసిన సేవలను భావితరాలు మరిచిపోకూడదు అనుకుంటే కర్నూలు జిల్లాకి ఆయన పేరు పెట్టి ఆయనను గౌరవించాల్సిన అవసరం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు ముఖ్యమంత్రులుగా పనిచేసిన నందమూరి తారక రామారావు పేరును కృష్ణా జిల్లాకు పెట్టినప్పుడు అలాగే డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి పేరును కడప జిల్లాకు పెట్టినప్పుడు అదే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కి ముఖ్యమంత్రిగా చేసిన దామోదరం సంజీవయ్య పేరు కూడా కర్నూలు జిల్లాకు పెట్టాల్సిందేనని జనసేన పార్టీ డిమాండ్ చేస్తుంది. అలాగే రెవెన్యూ డివిజన్ అయినా ఆదోని జిల్లాగా ప్రకటించాలి... ఆదోని జిల్లాగా ప్రకటించిన అప్పుడే ఈ పశ్చిమ ప్రాంతం అభివృద్ధి చెందుతుంది. ఆదోని డివిజన్ లో ఉన్న ఎమ్మిగనూర్, మంత్రాలయం, పత్తికొండ, ఆలూరు నియోజకవర్గ ప్రజలకు అనువుగా ఉంటుంది. ఆలూరు, ఆదోని, మంత్రాలయం నియోజకవర్గాలకి కర్నూల్ సుమారుగా 100 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. పరిపాలన సౌలభ్యం కోసం ఆదోనీ ని జిల్లాగా ప్రకటించాలని జనసేన పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో లో జనసేన పార్టీ చేనేత వికాస్ విభాగం రాష్ట్ర కార్యదర్శి మాదిగుండు శివ, నందవరం మండలం నాయకులు ఇమామ్, ప్రసాద్, మరియు గోనెగండ్ల మండలం నాయకులు జానీ, ఫణి, మున్న, నవీన్, నాసీర్, ఉదయ్, రాజుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఏజెంట్స్ మాయలో పడి పదిహేను మంది యువకులు దుబాయ్ లో చిక్కుకున్నారు

శతఘ్ని న్యూస్: తూర్పుగోదావరి జిల్లా, రావులపాలెం, పాలకొల్లు తదితర ప్రాంతానికి చెందిన పదిహేను మంది యువకులు ఉద్యోగ మాయలో పడి దుబాయ్ లో వసతి లేక, ఆహారం లేక బిక్కుమంటున్నారు... పూర్తి వివరాలు ఉన్నాయ్. ఏజెంట్(తెలుగు) అనే వ్యక్తి దుబాయ్ లో ఉద్యోగం చేస్తున్నాడు. నిరుద్యోగుల ఉన్నారని తెలిసి వారికి మంచి ఉద్యోగం ఉంది అని ఒక్కొక్కరి దగ్గర దాదాపు లక్షా యాభైవేల రూపాయిలు (దాదాపు ఇరవై ఐదు లక్షలు రూపాయలు) వసూలు చేసాడు. వారికి విసిట్ మీద దుబాయ్ తీసుకొచ్చాడు నిరుద్యోగులు అందరు కోటి ఆశలతో విమానాలు ఎక్కి దుబాయ్ లో దిగారు ఇక్కడికి వచ్చిన తర్వాత ఏజెంట్ కొన్ని రోజులు వెయిట్ చేయండి అని నిరుద్యోగులను సముదాయించాడు నెల రోజులు అయినా ఉద్యోగ సమాచారం లేదు డౌట్ వచ్చి నిరుద్యోగులు అతన్ని నిలదీయడంతో అసలు రంగు బయటపడింది... నాకు ఏమి సంబంధం లేదు మీ ఇష్టం వచ్చినట్లు చేసుకోండి అని యువకులను తిట్టి మొబైల్ ఆఫ్ చేసుకున్నాడు, యువకులకు ఏమిచేయాలో తెలియక నన్ను సంప్రదించారు... నేను ఏజెంట్ తో సంప్రదించాను. కనీసం వారికి వసతి కలిపించమని అడగడం జరిగింది. నాకు ఏమి సంబంధం లేదు మీ ఇష్టం వచ్చినట్లు చేసుకోండి అనడంతో నా మిత్రులు ముక్కు తులసి కుమార్ ని, సోమిరెడ్డిని సంప్రదించి ముగ్గురు కలిసి రాత్రి పది గంటల ప్రాంతంలో నిరాశ్రయుల దగ్గరకి వెళ్లి కలిస్తే వారి పరిస్థితి వసతి లేక రోడ్ మీద ఉండి, ఆహారం లేక దీనస్థితిలో చూసిన మేము చెలించి, రాత్రి పన్నెండు గంటలకి దుబాయ్ పోలిసు వారికి సమాచారం అందించి, వారు వచ్చి వివరాలు సేకరించుకున్నారు. రాత్రి ఒంటిగంట ప్రాంతంలో నిరాశ్రయులకు భోజనం ఏర్పాటు చేసిన తర్వాత మా లేబర్ క్యాంపుకి మా వాహనంలో పంపి వసతులు ఏర్పాటు చేసాము. ఏజెంట్స్ ద్వారా మరెవరు మోసపోకూడదు అని ఏజెంట్స్ ని నమ్మి జీవితాలను పడు చేసుకోవద్దని కోరుతున్నాను దేశం కానీ దేశంలో సహాయకోసం బిక్కు బిక్కుమంటూ చూసే పరిస్థితి తెచ్చుకోవద్దు అని నా మనవి చేస్తున్నామని, చివరగా బాధితులు విసిట్ వీసా కలిగి ఉన్నారు మరొక రెండు నెలలు వీసా ఉంది, మన దుబాయ్ లో ఉన్న వ్యాపారస్తులు గాని పెద్దలు గాని సహకరించి సహాయం చేసి(డబ్బు రూపంలో కాదు) అవకాశం ఉంటె వారికి ఉద్యోగాలు ఇవ్వగలిగితే ఉపయోగంగా ఉంటుందని నా రిక్వెస్ట్... దయచేసి ఆలోచించండని గల్ఫ్ సేన జనసేన సభ్యులు కేసరి త్రిమూర్తులు అన్నారు.



SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం




శనివారం, 05 ఫిబ్రవరి 2022

## పెద్దమండ్యం మండలంలో జనసేన పార్టీలోకి భారీగా చేరికలు

శతఘ్ని న్యూస్: చిత్తూరు జిల్లా, తంబళ్లపల్లె నియోజకవర్గం, పెదమండ్యం మండలంలో జనసేన పార్టీలోకి భారీగా చేరికలు. వైసీపీ, టీడీపీ నుంచి కోటశ్రీధర్ (పాపేపల్లి), ముత్యాల హరీష్(కొత్తపల్లి), ముత్యాల హరి(కొత్తపల్లి), రంగాని చంద్రమోహన్ (దిగువపల్లి), సింగిరి విశ్వనాధ(దిగువపల్లి), పరికిధోన నాగార్జున(దిగువపల్లి) లకు జనసేన మండల అధ్యక్షుడు శంకర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ధనాంజనేయ, హారి, చరణ్, వేణుగోపాల్, శరత్ పాల్గొన్నారు.




## ప్రభుత్వం ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేయాలి: డోన్ జనసేనపార్టీ

శతఘ్ని న్యూస్: కర్నూలు జిల్లా డోన్ పట్టణంలో నిర్మాణ దశలో ఉన్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి సంబంధిత ఇంజనీర్ ని కలిసి నిర్మాణ పనుల గురించి అడిగి తెలుసుకుని, పనులు జరుగుతున్న విధానాన్ని పరిశీలించిన జనసేన నాయకుడు బాలు యాదవ్, ఈ సందర్భంగా బాలు యాదవ్ మాట్లాడుతూ డోన్ నియోజకవర్గ మారుమూల గ్రామ ప్రజలు అత్యవసర వైద్య సేవల కొరకు కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారని నిర్మాణ పనులను వేగవంతం చేసి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో త్వరగా తీసుకొని రావాలని కోరారు.



## చేనేత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి: కాసా రవిప్రకాష్



శతఘ్ని న్యూస్: ఎమ్మిగనూరు, నియోజకవర్గ ఇంచార్జ్ రేఖ గౌడ్ సూచనల మేరకు ఎమ్మిగనూరు నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జనసేన పార్టీ రాష్ట్ర చేనేత వికాస్ రాష్ట్ర కార్యదర్శి కాసా రవిప్రకాష్ మాట్లాడుతూ ఇటీవలే కృష్ణాజిల్లా పెడన నియోజకవర్గం పెడన పట్టణం 17వ వార్డులో సామూహిక ఆత్మహత్యకు పాల్పడిన పద్మనాభం చాలా బాధాకరమని ఆవేదనని వ్యక్తపరిచారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలో వచ్చిన రోజు నుంచి చేనేత పరిశ్రమ అన్ని పూర్తిగా విస్మరించడం వల్ల చేనేత కార్మికులు ఆత్మహత్యాయత్నానికి పాల్పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం చేనేత రంగంపై దృష్టి సారించి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం చేసే విధంగా అడుగు వేయాలని, అదేవిధంగా కేవలం మగ్గం వేసే కార్మికుల కాకుండా ప్రతి ఒక్క చేనేత కులానికి సంబంధించిన వ్యక్తులు గుర్తించే విధంగా ప్రణాళికలు రచించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన పథకాలు అందేవిధంగా చర్యలు తీసుకుంటూ స్వయంకృషితో ఎదిగుతున్న చేనేత రంగానికి అవకాశాల కలిపి ఇయ్యాలని, చేనేత రంగాన్ని ప్రభుత్వంలో భాగస్వామ్యం చేసుకుంటూ చేనేత కార్మికులకు ప్రభుత్వ ఉద్యోగం వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని జనసేన తరుపున డిమాండ్ చేశారు.

## రాజంపేటను జిల్లా కేంద్రంగా ప్రతిపాదించాలని వినతి

★కలెక్టర్ విజయరామరాజుకు వినతిపత్రం అందజేస్తున్న జనసేన నాయకులు

శతఘ్ని న్యూస్: రాజంపేట కేంద్రంగా అన్నమయ్య జిల్లాను ఏర్పాటు చేయాలని రాజంపేట జనసేన పార్టీ ఇన్చార్జ్ మలిశెట్టి వెంకటరమణ ఆదేశాల మేరకు రాజంపేటను జిల్లా కేంద్రంగా చేయాలని కోరుతూ, శుక్రవారం జనసేన నాయకులు కలెక్టర్ విజయరామరాజు కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ, రాజంపేటను జిల్లా కేంద్రంగా చేసేందుకు అన్ని వసతులు పుష్కలంగా ఉన్నాయని ప్రభుత్వానికి వినతిపత్రంలో తెలియజేశారు. రెండు నియోజక వర్గాల ప్రజలును దృష్టిలో పెట్టుకొని రాజంపేటను జిల్లా కేంద్రంగా ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## స్వర్గీయ దర్శి చెంచయ్య పేరిట దొనకొండ కేంద్రంగా ప్రత్యేక జిల్లా ఏర్పాటు చారిత్రక అవసరం

★జనసేన పార్టీ దర్శి నియోజకవర్గ ఇంచార్జి బొటుకు రమేష్ బాబు ప్రభుత్వానికి సూచన



శతఘ్ని న్యూస్: ప్రకాశం పశ్చిమ ప్రాంతాలు నీటి ఎద్దడితో ఇప్పటికీ అలమటిస్తున్నాయి. వలస పోయే పరిస్థితి నుంచి ఇంతవరకు ఆయా ప్రాంతాల ప్రజలకు విముక్తి కలగలేదు. కనుక దొనకొండ కేంద్రంగా స్వర్గీయ దర్శి చెంచయ్య పేరిట ప్రత్యేక జిల్లా ఏర్పాటు చారిత్రక అవసరం. వెలిగొండ ప్రాజెక్ట్ ద్వారా దర్శి పశ్చిమ ప్రాంతాలకు, ముఖ్యంగా దొనకొండ, కురిచేడు మండలాలకు కూడా మేలు చేకూర్చాలి. అందుకోసం ప్రాజెక్ట్ కై పరితపించిన స్వర్గీయ కే వీ సుబ్బారెడ్డి పేరిట కెనాల్ ఏర్పరచాలి. పరిపాలనా సౌలభ్యం కోసం దర్శి రెవిన్యూ డివిజన్ ఏర్పాటు ఎంతో అవసరం. దీనికి ఈ ప్రాంత ప్రజలందరూ గౌరవించే దర్శి మాజీ శాసన సభ్యులు నారపుశెట్టి శ్రీరాములు పేరు పెట్టాలి. ప్రస్తుత ప్రకాశం పశ్చిమ ప్రాంతాలు అయిన దర్శి, కనిగిరి, మార్కాపురం, గిద్దలూరు, యర్రగొండపాలెం నియోజకవర్గాలలోని సుమారు 25 మండలాలతో దొనకొండ జిల్లాకేంద్రంగా స్వాతంత్ర్య సమరయోధుడు, కనిగిరి ప్రాంతానికి చెందిన స్వర్గీయ దర్శి చెంచయ్య పేరిట జిల్లా ఏర్పాటు చారిత్రిక అవసరమని, గిద్దలూరు నియోజకవర్గంలోని ఒకటి రెండు మండలాలను మినహాయిస్తే, మొత్తం మీద గిద్దలూరు, యర్రగొండపాలెం, మార్కాపురం, కనిగిరి, దర్శి నియోజకవర్గాలలోని అన్ని మండలాలకు 'దొనకొండ' చాలా దగ్గరగాను, ప్రయాణానువుగాను ఉంటుందని, ఎక్కువ వ్యయము లేకుండానే, గొప్ప జిల్లా కేంద్రంగా అభివృద్ధి చేయుటకు కావాల్సిన వనరులను కలిగి ఉందని, కనుక ప్రభుత్వము ఈ దిశగా ఆలోచించాలని జనసేన పార్టీ దర్శి నియోజకవర్గ ఇంచార్జి బొటుకు రమేష్ బాబు ప్రభుత్వానికి సూచించారు. అనాదిగా ఎంతో నిర్లక్ష్యానికి గురి అయిన ఈ దర్శి–దొనకొండ ప్రాంతాన్ని అభివృద్ధిచేయాలని విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వ కాలంలో రాష్ట్ర రాజధాని ప్రస్తావన వచ్చిన సందర్భంలో అప్పటి ప్రధాన ప్రతిపక్షముగా వున్న నేటి అధికారపార్టీ దొనకొండని రాజధానిగా సూచనలు చేసినట్లు వార్తలు వచ్చాయని, ఆ రకంగా ఈ ప్రాంత ప్రజలు తమ ప్రాంతం రాష్ట్ర రాజధాని అవుతుందని ఆశించారని, అది జరుగకపోవడంతో తీవ్ర నిరాశకు గురి అయ్యారని అన్నారు. తరువాత గత తెలుగు దేశం ప్రభుత్వ హయాంలో దొనకొండను పారిశ్రామిక వాడగా అభివృద్ధిచేస్తారు అని ప్రచారంలోకి వచ్చిందని, అది నేటికీ కార్యరూపం దాల్చకపోవడం శోచనీయమని అన్నారు, అదేవిధంగా వెలిగొండ ప్రాజెక్ట్ ద్వారా ఈ ప్రాంతానికి లబ్ది చేకూరుస్తామని దశాబ్దాల కాలంగా గత ప్రభుత్వాలన్నీ చెప్తూ వచ్చాయని, కానీ ఆ దిశగా కూడా ఎటువంటి పురోగతీ లేకపోవడం ఈ ప్రాంత ప్రజలను మోసం చేయడమేనని అన్నారు. ప్రస్తుత వైఎస్సార్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మళ్ళీ కొత్త రాజధాని అంశం చర్చకు వచ్చినపుడు ఆ కల నెరవేరుతుందని భావించారని, కానీ అది మూడు రాజధానుల ప్రస్తావనలో తెరమరుగు అయిపోయిందని, ఇప్పుడు మళ్ళీ కొత్త జిల్లాల ఏర్పాటు ప్రతిపాదన వచ్చింది కనుక ఈ ప్రాంత భౌగోళిక పరిస్థితుల దృష్ట్యా, అభివృద్ధి దృష్ట్యా, ఈ ప్రాంతంలో వున్న బ్రిటిష్ కాలం నాటి ఎయిర్పోర్ట్, రైల్వే మార్గం, అనువైన ప్రభుత్వభూములు, ప్రసిద్ధ ప్రాచీన బౌద్ధారామం మొదలగు వనరులదృష్ట్యా, ఇప్పటివరకు రాష్ట్ర రాజాధానిగా కలలు కన్న ఈ ప్రాంత ప్రజానీకానికి కనీసం జిల్లా కేంద్రంగా అన్నా న్యాయం చేయాల్సిన అవసరముందని, ఈ ప్రాంత ప్రజల మనోభావాలు గౌరవించవల్సి ఉందని రమేష్ బాబు అన్నారు. దొనకొండలో వున్న వనరులను అభివృద్ధి చేసి, వెలిగొండ ప్రాజెక్ట్ ద్వారా కృష్ణమ్మ నీళ్లు ఇచ్చి, జిల్లాకేంద్రంగా చేసి, బౌద్ధారామం చందవరంని పర్యాటక ప్రదేశంగా అభివృద్ధి చేస్తే, ప్రభుత్వానికి ఆదాయంతో బాటు, ప్రజలకు కావాల్సినన్ని ఉపాధి అవకాశాలు వస్తాయని, ప్రకాశం పశ్చిమ ప్రాంతాల వారిని వలసవెళ్లే దుస్థితినుండి కాపాడినట్లు అవుతుందని, ఇది చారిత్రిక అవసరమని రమేష్ బాబు అన్నారు. ఈ ప్రత్యేక జిల్లాలో ప్రస్తుతమున్న మార్కాపురం రెవిన్యూ డివిజన్ తో బాటు, దర్శిలో మరొక రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తే పరిపాలన సౌలభ్యంతో బాటు, ప్రజలకు అందుబాటులో ఉంటుందని, దానికి ఈ ప్రాంత ప్రజలందరూ గౌరవించే దర్శి మాజీ శాసన సభ్యులు నారపుశెట్టి శ్రీరాములు పేరు పెట్టడం సముచితంగా ఉంటుందని రమేష్ బాబు సూచించారు. అదేవిధంగా జిల్లాకి కనిగిరి నియోజకవర్గంలో పుట్టిన స్వాతంత్ర్య సమరయోధుడు, దక్షిణ భారత దేశంలోనే మొట్టమొదటి రాజకీయ డిటెన్యూ, సంఘ సంస్కర్త అయిన స్వర్గీయ దర్శి చెంచయ్య గారి పేరు పెట్టడం సముచితమని ప్రభుత్వానికి విన్నవించుకొంటున్నానని రమేష్ బాబు అన్నారు. అదేవిధంగా బ్రిటిష్ కాలంలో ఉన్నత ఉద్యోగాన్ని వదిలిపెట్టి, ఈప్రాంతానికి కృష్ణమ్మతల్లి నీళ్లు తీసుకురావడానికి, వెలిగొండ ప్రాజెక్ట్ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి తన జీవితాన్ని దీనికోసమే అంకితం చేసిన అమరజీవి – గిద్దలూరు నియోజకవర్గం, కంభం గ్రామానికి చెందిన స్వర్గీయ కే వీ సుబ్బారెడ్డి పేరుతో వెలిగొండ ప్రాజెక్ట్ కాలువనేర్పాటు చేసి ఈ ప్రాంతానికి లబ్ది చేకూర్చాలని రమేష్ బాబు ప్రభుత్వాన్ని కోరారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం




శనివారం, 05 ఫిబ్రవరి 2022

## మోసపూరిత హామీలతో ఉద్యోగులను వంచించడం తగదు: రేఖగౌడ్



శతఘ్ని న్యూస్: ఎమ్మిగనూరు, వైసిపి ప్రభుత్వం ఉద్యోగులను మోసపూరిత హామీలు ఇచ్చి వంచించడం తగదని వారికి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని జనసేనపార్టీ రాష్ట్ర మహిళ సాధికార ఛైర్మెన్ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జి రేఖగౌడ్ కర్నూల్ నగరం నందు వెంకటరమణ కాలనీలో విలేకర్ల సమావేశంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, అధికారంలోకి రావడానికి ఒక మాట, వచ్చాక మరో మాట మాట్లాడి లక్షలాది మంది ఉద్యోగులు మండుటెండలో రోడ్లపైకి వచ్చేలా చేశారన్నారు. అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో సీపీఎస్ విధానం రద్దు చేస్తామని ఉద్యోగుల జీతాలు పెంచుతామని హామీ ఇచ్చి వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మాట మార్చడం ఏంటని ప్రశ్నించారు, నాడు పాదయాత్రలో ముద్దులు, నిరసిస్తే గుద్దులు పెట్టించడం వైసీపీకే చెల్లిందన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఉద్యోగుల జీతాలు కూడా పెంచాలి తప్ప తగ్గించడం ఏంటని న్యాయ పరమైన డిమాండ్ల కోసం శాంతియుత నిరసనలు చేయుటకు వెళుతున్న ఉద్యోగులను ఎక్కడికక్కడ అరెస్టులు చేయడం సిగ్గు చేటన్నారు, వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు, ప్రభుత్వ శాఖలకు, చెందిన ఉద్యోగులు అందరు పలు విధాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు, ఉద్యోగుల పి.ఆర్.సి పెంచితే జీతాలు పెరగాలి అందుకు విరుద్ధంగా జీతాలు తగ్గే పి.ఆర్.సి అమలు చేసిన ఘనత వైసీపీ ప్రభుత్వానికే దక్కిందన్నారు, ఉద్యోగులను చర్చల పేరుతో పిలిచి అవమానించారని అందుకే లక్షలాదిమంది ఉద్యోగులు రోడ్ల మీదికి వచ్చి నిరసనలు చేసేందుకు కారణం ప్రభుత్వ నిర్లక్ష్యం కాదా అని ప్రశ్నించారు, నాయకులు ఉద్యోగులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని వారి న్యాయపరమైన సమస్యలు పరిష్కరించే విధంగా కృషిచేయాలని లేనిపక్షంలో ఉద్యోగుల డిమాండ్ల సాధన కోసం వారు చేస్తున్న నిరసనకు సన్నద్ధం అవుతున్న సమ్మెలో అధినేత పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగులకు జనసేనపార్టీ అండగా నిలబడతామని అన్నారు.

## కాలనీ ఏర్పాటు నుండి కాలువలు లేక కలుషితమైన ఎన్ లక్ష్మి రెడ్డిపల్లి

★పనిచేయని ప్రజాప్రతినిధిని రీకాల్ చేసే అధికారం ప్రజలకు ఇవ్వాలి
★రాజకీయ వ్యవస్థలో సమూలమైన మార్పులు ఆవశ్యకం
★అది జనసేన తోనే సాధ్యం: జనసేన ఇన్చార్జ్ డాక్టర్ యుగంధర్

శతఘ్ని న్యూస్: గంగాధర నెల్లూరు మండలం, నెల్లెపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ఎన్ లక్ష్మి రెడ్డిపల్లి గ్రామంలో జనసైనికుల కోసం జనసేన కార్యక్రమంలో భాగంగా జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ యుగంధర్ గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీ ఏర్పాటు అయినది మొదలుకొని కాలువలు లేక ఎన్ లక్ష్మి రెడ్డిపల్లి గ్రామస్తులు అనేక ఇబ్బందులకు, అనారోగ్య సమస్యలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చక్కని మురుగునీటి వ్యవస్థ లేకపోవడంతో ప్రజాప్రతినిధుల మీద, సంబంధిత అధికారుల మీద ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్డంతా బురద, 10 వీధుల్లోనూ గ్రామం బురదమయం అయిందని, ప్రజాగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుందని ఈ సందర్భంగా హెచ్చరించారు. పనిచేయని ప్రజా ప్రతినిధిని అది సర్పంచ్ అయినా, ఎంపీటీసీ అయినా, జడ్పీటీసీ అయినా, ఎంపీపీ అయినా, జడ్పీ ఛైర్మన్ అయినా, ఎమ్మెల్యే అయినా, ఎంపీ అయినా, చివరికి మినిస్టర్, ఉప ముఖ్యమంత్రి, ముఖ్యమంత్రి అయినా రీకాల్ చేసే అధికారం ప్రజల చేతుల్లోకి రావాలని ఈ సందర్భంగా తెలియజేశారు. అలా చేసిన నాడు ప్రజా సేవకులైన ప్రజా ప్రతినిధులు తమ విధులను తప్పకుండానిర్వర్తిస్తారని, ఇచ్చిన హామీలు నెరవేరుస్తారని, అలా చేయకపోతే ప్రజలు ప్రజాప్రతినిధులకు తగిన గుణపాఠం చెబుతారని, రీకాల్ ప్రయోగాన్ని ఉపయోగిస్తారని తెలిపారు. ఈ విధంగా రాజకీయ వ్యవస్థలో సమూలమైన ప్రక్షాళన జరగాలని, అది ఒక జనసేన పార్టీకే సాధ్యమని ఉద్ఘాటించారు. ఎన్ లక్ష్మి రెడ్డిపల్లి గ్రామంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పర్యటన చేసి, పది వీధులను పరిశీలించి వెంటనే డ్రైనేజి నిర్మాణం చేపట్టాలని, అలా చేయక పోతే ఆమరణ దీక్షకు సిద్ధమని జనసేన పార్టీ సిద్ధం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అవసరమైతే సోమవారం నుండి ఆమరణ దీక్ష చేస్తానని, సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. సచివాలయ సిబ్బంది, మండల అధికారులు ఏమి చేస్తున్నారని ఎద్దేవా చేశారు. నిరుపేదల లోనే భగవంతుని స్వరూపం కనపడుతుందని, కాబట్టి మీరంతా వెళ్లి మంచి పనులు చేసి వారిని ప్రసన్నం చేసుకోండి అని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వెంకటాద్రి, కార్వేటినగరం ఉపాధ్యక్షులు విజయ్, జనసైనికులు చందు, కిరణ్, రాజశేఖర్, ఉపేంద్ర, శేషాద్రి, హేమంత్, విశ్వనాద్, లోకేష్, శ్రీదర్, సూర్య, బూపాల్, బూపతి పాల్గొన్నారు.



## మెగా టోర్నమెంట్ క్రికెట్ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్న జనసేన

శతఘ్ని న్యూస్: పుట్టపర్తి, జనసేన పార్టీ పుట్టపర్తి నియోజకవర్గం ఆరు మండలాల అధ్యక్షుల ఆధ్వర్యం 10వ తేదీన జరిగే మెగా టోర్నమెంట్ క్రికెట్ గ్రౌండ్ ని క్లీనింగ్ చేయుస్తున్న జనసేన మండల అధ్యక్షులు అల్లాడి జయరాం, మేకల ఈశ్వర్, పూల శివ ప్రసాద్, పెద్దన్న, ఆర్గనైజర్ సూరి రాయల్, రామంజి, జనసేన నాయకులు పూల వెంకటేష్, ఆర్.కె.సి మారుతి, సతీష్ కుమార్ గంధోడి, తలసాని దివాకర రెడ్డి.



## రాష్ట్ర ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి జనసేన పార్టీ పూర్తి మద్దతు

★నెల్లూరు జిల్లా జనసేన ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్

శతఘ్ని న్యూస్: నెల్లూరు, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన నిరసనకు జనసేన పార్టీ పూర్తి మద్దతు ఉంటుందని నెల్లూరు జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ తెలిపారు. గూడూరు జనసేనపార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్నపుడు జగన్ మోహన్ రెడ్డి ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. అధికారం చేపట్టిన వారంలోనే సిపిఎస్ రద్దు ఏమైంది?? తప్పుడు లెక్కలతో లెక్కలు నేర్పించే ఉపాధ్యాయులకే దొంగ లెక్కలతో అడ్డంగా దొరికిన ఇంకా మసిపూసి మారేడుకాయ చెయ్యాలనుకోవడం అనేది జరిగేది కాదు. ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే ఉద్యోగులు రోడ్లపైకి వచ్చారని, విజయవాడలో గురువారం ఉద్యోగులు,ఉపాధ్యాయులు చేపట్టిన నిరసన తో ఐనా వైసీపీ ప్రభుత్వం కళ్ళు తెరిచి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించే దిశగా చర్చలు జరపాలని కోరారు. ప్రభుత్వ వ్యతిరేకతను కప్పిపుచ్చుకునేందుకు, సొంత లాభం కోసం జగన్ మెహన్ రెడ్డి జిల్లాల విభజన చేయడం జరిగిందని, ఇలా కొత్త జిల్లాల ఏర్పాటులో భాగంగా గూడూరు నియోజకవర్గాన్ని శ్రీ బాలాజీ జిల్లాలో కలపడం వల్ల జిల్లా కేంద్రం ఐన తిరుపతికి సుమారు 100 కి.మీ వెళ్లాలంటే ప్రజలకు ఇబ్బందులు తప్పవన్నారు. కాబట్టి గూడూరును శ్రీ బాలాజీ జిల్లాల్లో కలపకుండా, నెల్లూరు జిల్లాలోని కొనసాగించాలి లేకపోతే పాత గూడూరు డివిజన్ లోని అన్ని నియోజకవర్గాలను కలిపి జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జనసేనపార్టీ నాయకులు మోహన్, రాజశేఖర్, కోటి, శివ, సాయి, సంతోష్, శంకర్, వసంత్ తదితరులు పాల్గొన్నారు.





## శ్రీశ్రీశ్రీ దేశమ్మతల్లి ఆలయ ప్రతిష్టలో పాల్గొన్న జనసేన నాయకులు

శతఘ్ని న్యూస్: బొబ్బిలి మండలం, అలజంగి గ్రామంలో జరగబోయే శ్రీశ్రీశ్రీ దేశమ్మతల్లి ఆలయ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి ఆ గ్రామ జనసేన నాయకులు మరియు జనసైనికులు ఆహ్వానం మేరకు జనసేన పార్టీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి బాబు పాలూరు మరియు జనసేన పార్టీ ఐటీ విభాగ సభ్యులు గేదెల సతీష్ పాల్గొనటం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
శనివారం, 05 ఫిబ్రవరి 2022




## గురజాల పట్టణంలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు కోసం జనసేన డిమాండ్



శతఘ్ని న్యూస్: గురజాల పట్టణంలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి కటికం అంకారావు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలోనే అత్యధిక ఉష్ణోగ్రత కలిగి, పత్తి, మిర్చి అధికంగా పండించే ప్రాంతం పల్నాడని ఆయన తెలిపారు. పల్నాడు ప్రాంతంలో ఇంకా కొన్ని గ్రామాలలో పురిగుడిసెలలో నివాసం ఉండే రైతన్నలు ఉన్నారని, అనుకోకుండా రైతులకు సంబందించిన, ఇల్లు, పండించిన పంట అగ్ని ప్రమాదానికి గురైతే, ఏమి చెయ్యలేని నిస్సహాయ స్థితిలో ఇక్కడ ప్రజలు ఉన్నారని, ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అగ్ని ప్రమాదం జరిగితే ఆస్థి నష్టంతో పాటుగా, ప్రాణాలు కూడా పోయే పరిస్థితి ఉందనే, విషయాన్ని ప్రభుత్వం అర్ధం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి, గురజాల పట్టణంలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేసి, ప్రజలకు అండగా నిలవాలని ఆయన కోరారు.

## దేశ చరిత్రలో నిలచిపోయే రివర్స్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి: మదనపల్లె జనసేన

★మదనపల్లె జనసేనలో చేరికలు

శతఘ్ని న్యూస్: మదనపల్లె, దేశ చరిత్రలో ఉద్యోగుల జీతాలు తగ్గించి చరిత్రలో నిలచిపోయిన రివర్స్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని జనసేన పార్టీ రాయలసీమ కన్వీనర్ గంగారపు రామదాస్ చౌదరి, చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాల శివరామ్ రాయల్, చేనేత విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడపా సురేంద్ర విమర్శించారు. ఉద్యోగులు రోడ్ల మీదకు వచ్చి నిరసన తెలపడం చాలా బాధ కలిగించిందని శుక్రవారం జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో గంగారపు రామదాస్ చౌదరి తోపాటు జనసేన పార్టీ చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాల శివరామ్ రాయల్, జనసేన పార్టీ చేనేత విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడపా సురేంద్ర, పద్మశ్రీ టైగర్, ఫాజిల్, తోట కళ్యాణ్, జగదీష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గంగారపు రామదాస్ చౌదరి మాట్లాడుతూ ఉద్యోగులను కించపరిచే మాటలు, బెదిరించే ధోరణిని మానుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. ఉద్యోగుల నిరసనకు జనసేన పార్టీ పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లోనే సీపీఎస్ విధానం రద్దు చేస్తా అని ప్రకటించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఉద్యోగులను నట్టేట ముంచడం జరిగిందని వివరించారు. ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం చేయని విధంగా జీతాలు తగ్గించి రివర్స్ జీతాలు చేసిన ముఖ్యమంత్రి చరిత్రకు ఎక్కడని ఎద్దేవా చేశారు. నాడు ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు పెంచుతామని హామీ ఇచ్చిన వైసీపీ ఇప్పుడు మాట తప్పింది. ఆనాడు ఉద్యోగులకు హామీ ఇచ్చిన నాయకులు ఈనాడు మాట మార్చడం సబబు కాదు. అధికారంలోకి రావడానికి ఒక మాట, అధికారంలోకి వచ్చాకా మరో మాట మాట్లాడం మోసపూరిత చర్యగా అభివర్ణించారు.

మదనపల్లె జనసేన పార్టీలో 50 మంది యువకులు రాయలసీమ కోకన్వీనర్ రామదాసు చౌదరి సమక్షంలో చేరడం జరిగింది. పవన్ కుమార్ టీం మరియు జనార్ధన్ టీం. ఈ సందర్భంగా రామదాసు చౌదరి మాట్లాడుతూ మీ చేరికతో మాకు కొండంత బలం తోడయిందని, మన సమిష్టి కృషితో 2024 సార్వత్రిక ఎన్నికల్లో జనసేన జండా మదనపల్లెలో ఎహరవేయడం ఖాయమని తెలియజేస్తూ చేరిన ప్రతి ఒకరికి పేరు పేరున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## కంబాలపాడు బ్రిడ్జి నిర్మాణం కోసం జనసేన పార్టీ పోరాటం

శతఘ్ని న్యూస్: కర్నూలు జిల్లా, పత్తికొండ నియోజకవర్గం కృష్ణగిరి మండల పరిధిలోని కంబాలపాడు నుండి కోయిలకొండకు వెళ్లే మార్గంలో పడిపోయిన బ్రిడ్జిని తక్షణమే బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని క్రిష్ణగిరి మండలం ఎంపీడీవో కి బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి అని వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పత్తికొండ నియోజకవర్గ నాయకులు బోయ గోవిందు మాట్లాడుతూ కమలపాడు నుండి కోయిలకొండకు వెళ్లే మార్గంలో బ్రిడ్జ్ పడిపోయి 2 సంవత్సరాలులు గడుస్తున్నా తాత్కాలిక మరమ్మతులకు కూడా నోచుకోలేదు. రైతులకు అలాగే ఇతర గ్రామాలకు వెళ్లే వాహనదారులకు అక్కడ రాకపోకలు ప్రయాణం చేసేవారికి చాలా ఇబ్బందికరంగా ఉంది. కృష్ణగిరి, కంబాలపాడు గురుకుల పాఠశాలకు, కస్తూరిబా పాఠశాలకు హాస్టళ్లకు, వెళ్లి విద్యార్థులకు, హాస్పటల్ కు అలాగే పోలీస్ స్టేషన్ కు వెళ్లాలన్న కొన్ని గ్రామాల ప్రజలు ఈ మార్గంలోనే వెళ్ళాలి. ఇతర గ్రామాల నుండి వచ్చే వారు అసౌకర్యంతో చాలా ఇబ్బంది పడుతున్నారు . ప్రజాశ్రేయస్సు దృష్టిలో పెట్టుకొని అక్కడ పడిపోయిన బ్రిడ్జిని నిర్మించాలని ప్రజాశ్రేయస్సుకు పాటుపడాలి అని జనసేన పార్టీ తరపున మేము డిమాండ్ చేస్తున్నామని... దయచేసి ఆ బ్రిడ్జిని వెంటనే నిర్మించాలని అలా చేయని పక్షంలో ఈ సమస్యను పరిష్కరించే వరకు జనసేన పార్టీ తరపున ఈ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలియజేశారు.



## జనసేన ఆధ్వర్యంలో సుందరపల్లి గ్రామం వంతెనకి పెయింటింగ్స్ మరియు ఫెన్సింగ్

శతఘ్ని న్యూస్: సుందరపల్లి సేవాసమితి & సుందరపల్లి జనసేన పార్టీ తరుపున సుందరపల్లి గ్రామంలో వంతెనకి పెయింటింగ్స్ మరియు వంతెనకి ఇరువైపులా ఫెన్సింగ్ మరియు మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రీన్ స్మైల్ నర్సరీ నుంచి మొక్కలు నాటడానికి సహకరించిన కోరుమిల్లి వాస్తవ్యులు వింటి బాబీకి, కార్యక్రమానికి సహకరించిన సుందరపల్లి ఊడిమూడి గ్రామాల జనసేన పార్టీ ఎంపిటిసి తాడాల జానకిరామ్ కి, ఈ కార్యక్రమంలో పాల్గొన్న సుందరపల్లి గ్రామ జనసైనికులకు రామచంద్రపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్ ప్రత్యేక అభినందనలు తెలియజేయడం జరిగింది.




## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి మోహన్ రంగ పేరు విజయవాడకి పెట్టాలి – వర్దినేని దుర్గా శ్రీనివాస్



శతఘ్ని న్యూస్: వంగవీటి మోహన రంగ నామకరణం విజయవాడకి చెయ్యాలి అని జనసేన బాలాజీనగర్ 115 డివిజన్ ప్రెసిడెంట్ దుర్గా శ్రీనివాస్ డిమాండ్ చేసారు...కులం, మతం, వర్గం, ప్రాంతంతో సంబంధం లేకుండా రాష్ట్రంలో అందరివాడిగా కీర్తి పొందిన మహోన్నత వ్యక్తి వంగవీటి మోహన రంగ, రాజకీయ నాయకుడు కాదు ప్రజనాయకుడు బడుగు బలహీన వర్గాల ఆశాకిరణం అని అన్నారు. పేదల ఇల్లు కోసం నిరాహారదీక్ష చేస్తూ ఉండగా ఆనాటి రాష్ట్ర ప్రభుత్వాలు హత్య చేశారు అని గుర్తు చేశారు అనేక మందికి సేవ చెయ్యటం ఇప్పుడు ఉన్న చాలా మంది నాయకులకు రంగ పెట్టిన రాజకీయా భిక్ష అని ప్రజలకోసం ప్రాణత్యాగం చేసిన మహానుభావులకి మనం ఇచ్చే మర్యాద ఇదేనా అని ఆయన గట్టిగా ప్రశ్నించారు వంగవీటి మోహన రంగ నామకరణం చెయ్యకపోతే ఆంధ్రప్రదేశ్ లో మరో ఉద్యమం తప్పదు అని ఆయన పేర్కొన్నారు.

## తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో వార్డ్ కమిటీలు వేసిన జనసేన

శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం నియోజకవర్గ సమన్వయకర్త బొలిశెట్టి శ్రీనివాస్ ఆదేశాల మేరకు పట్టణంలో 40 వార్డుల్లో బాగంగా పాత 21వ వార్డు, కొత్త 25వ వార్డుల్లో పట్టణ అధ్యక్షులు వర్తనపల్లి కాశీ అధ్యర్యంలో వార్డు కమిటీ వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఉపాధ్యక్షులు రాంశెట్టి సురేష్, ఆడబాల నారాయణమూర్తి, గుండుమోగుల సురేష్, సజ్జ సుబ్బు, రౌతు సోమరాజు, చాపలా రమేష్, పెద్ద, గోపి, విజయ్, రమేష్, జనసేన ముఖ్య నాయకులు, నియోజకవర్గ నాయకులు మరియు జనసైనికులు పాల్గొన్నారు.



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

SRI TV

శనివారం, 05 ఫిబ్రవరి 2022





## నర్సీపట్నంను జిల్లా కేంద్రం చేయాలంటూ జనసేన ర్యాలీ

శతఘ్ని న్యూస్: జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జి రాజన్న వీర సూర్య చంద్ర ఆధ్వర్యంలో నర్సీపట్నం సిబిఎన్ కాంపౌండ్ నుండి పెద్ద బొడ్డేపల్లి సెంటర్ వరకు నర్సీపట్నం జిల్లా కేంద్రం చేయాలంటూ నినాదాలు చేస్తూ నర్సీపట్నం టౌన్ లో నాలుగు మండల అధ్యక్షులు సమక్షంలో బైక్ ర్యాలీ చేసి మెయిన్ రోడ్డు పై మానవహారంగా ఏర్పడి పెద్ద ఎత్తున నర్సీపట్నంను జిల్లా కేంద్రం చేయాలంటూ జనసేన తరపున డిమాండ్ చేస్తున్నాం అని జనసేన నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూర్య చంద్ర మాట్లాడుతూ ప్రతి పార్లమెంటు నియోజకవర్గమునకు ఒక జిల్లాగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది ఈ ప్రక్రియను మేము జనసేన తరపున స్వాగతిస్తున్నాం కానీ ఆ పార్లమెంటు పరిధిలో అనకాపల్లి ఇప్పటికే విశాఖ పరిధిలో ఉన్నందున నర్సీపట్నంలో జిల్లా కేంద్రంగా గుర్తించమని ముఖ్యముగా బ్రిటిష్ కాలం నుండి నర్సీపట్నం మేజర్ రెవెన్యూ డివిజన్ గా ఉన్నది మరియు ఏజెన్సీ ముఖద్వారముగా అభివృద్ధికి ఇంకా ఆస్కారం ఉన్నది విశాఖ జిల్లా తరువాత ఇంత వేగంగా అభివృద్ధి చెందుతున్న పట్టణము నర్సీపట్నం ఇచ్చట ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు అన్ని ప్రభుత్వ బిల్డింగులలోనే ఉన్నది ఎక్కడా ప్రైవేటు స్థలంలో లేవు జిల్లా ఆఫీసులో పెట్టుకొనుటకు విశాలమైన గవర్నమెంట్ ప్రాంగణాలు ఉన్నాయి అనకాపల్లి పార్లమెంటరీ నియోజకవర్గంలో నర్సీపట్నం ప్రాంతం అన్ని మండలాలకు మధ్యస్తంగా ఉంటుంది నర్సీపట్నం ప్రాంతం ఒక చరిత్ర కలిగిన ప్రదేశము అల్లూరి సీతారామరాజు నడయాడిన నేల ఈ ప్రాంత ప్రజలు మనోభావాలను గౌరవిస్తూ నర్సీపట్నం జిల్లా కేంద్రంగా చేస్తూ అల్లూరి సీతారామరాజు నర్సీపట్నం జిల్లాగా చేయాలని డిమాండ్ చేస్తూ ఈరోజు జనసేన పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టడం జరిగిందని జనసేన పార్టీ తరపున విశాఖపట్నం కలెక్టర్ కి నర్సీపట్నం జిల్లా కేంద్రంగా చేయాలంటూ వినతిపత్రం విశాఖపట్నంలో జనసేన నాయకులు సమక్షంలో అందజేస్తాము అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు నర్సీపట్నం గ్రామీణ అధ్యక్షుడు ఊది చక్రవర్తి, నర్సీపట్నం టౌన్ నాయకులు పంచద హరినాథ్, గుండు గోగుల శ్రీనివాస్, ఎర్ర ఈశ్వరరావు, గూడుపు తాతబాబు, మల్లాడి శ్రీను, బైన మురళి, మంగళ భాస్కర్, కొత్తకోట రామ్ శేఖర్, వెలగ అప్పలనాయుడు, గుర్రాల పవన్, అరుణ్ కుమార్, రాజు, అశోక్, వాసం వెంకటేష్, వడ్డే నవీన్ తదితరులు పాల్గొన్నారు.





## మార్కాపురం ప్రత్యేక జిల్లా కోసం జనసేన ఆధ్వర్యంలో సమావేశం

శతఘ్ని న్యూస్: పశ్చిమ ప్రకాశంలోని మార్కాపురం ప్రత్యేక జిల్లా చెయ్యాలన్న నినాదంతో మార్కాపురం జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో సి.పి.ఐ పార్టీ కార్యలయం నందు ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రసంగించిన జనసేనపార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్.




ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ జిల్లా కార్యదర్శి తిరుమలశెట్టి వీరయ్య, జనసేన నాయకులు పిన్నెబోయిన శ్రీనివాసులు, శిరిగిరి శ్రీనివాసులు, పోటు వెంకటేశ్వర్లు, ఖాజావలి, జానకిరామ్ సింగ్, వీరిశెట్టి శ్రీను, ఏపీసిసి అధికార ప్రతినిధి షేక్ సైదా, సి.పి.ఐ నాయకులు అందే నాసరయ్య, వెన్నా పోలిరెడ్డి, టిడిపి నాయకులు నారాయణ రెడ్డి, వక్కలగడ మల్లికార్జున, లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు.

## జిల్లాల విభజనపై ముమ్మిడివరం నియోజకవర్గ ఇంచార్జ్ పితాని బాలకృష్ణను కలిసిన తాళ్ళరేవు జేఏసి

శతఘ్ని న్యూస్: ముమ్మిడివరం నియోజకవర్గంలో ఉన్న తాళ్ళరేవు మండలాన్ని కాకినాడ జిల్లాలో చేర్చాలని మరియు రామచంద్రపురం రెవెన్యూ డివిజన్ చేర్చిన తాళ్ళరేవు మండలాన్ని కాకినాడ రెవిన్యూ డివిజన్ లో చేర్చాలని కోరుతూ తాళ్ళరేవు మండల జేఏసి సభ్యులు జనసేనపార్టీ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు మరియు జనసేనపార్టీ ముమ్మిడివరం నియోజకవర్గ ఇంచార్జ్ పితాని బాలకృష్ణను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సమస్యను జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా కృషిచేస్తానని పితాని బాలకృష్ణ వారికి హామీ ఇవ్వటం జరిగింది.



## సిఐ ని సన్మానించిన వింజమూరు మండల జనసేన

శతఘ్ని న్యూస్: నెల్లూరు జిల్లా, వింజమూరు మండల జనసేన పార్టీ తరపున అవార్డు గ్రహీత సిఐ ని వింజమూరు మండల జనసేన అధ్యక్షులు బండారు వెంకట సత్యనారాయణ ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ సిఐ కరోనా టైంలో కూడా వాళ్ల ప్రాణాలు సైతం తెగించి డ్యూటీ చేస్తున్నారు. సిఐ ఇటువంటి అవార్డులు రివార్డులు ఎన్నో సాధించి డి.ఎస్.పి, ఎస్పి ప్రమోషన్లు పొందాలని జనసేన పార్టీ తరపున మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము. అలాగే ఎస్సై అయినటువంటి జంపని కుమార్ ని కూడా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉదయగిరి నియోజకవర్గం నాయకులు కమతం శ్రీను, మండల నాయకులు జిల్లాల రాజా, కొండలరావు, ఉపాధ్యక్షులు సాయితేజ్, సుభాని, ప్రధాన కార్యదర్శి భువనేశ్వర్, విజయ్, భువనేశ్వరం రవి, జనసేన నాయకులు, జనసేన కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.





